“నీవు ఇలా అను “అల్లాహుమ్మ, ఇక్ఫినీ బి హలాలిక, అన్ హరామిక, వ అఘ్నినీ బి ఫజ్లిక, అమ్మన్ సివాక్” (ఓ అల్లాహ్! నీవు నిషేధించిన వాటికి బదులుగా నీవు అనుమతించిన వాటిని నాకు అందించు, మరియు నీ నుండి తప్ప మిగతా వారందరి నుండీ నన్ను స్వతంత్రుడిని చేయి.”

అలీ (రదియల్లాహు అన్హు) ఇలా ఉల్లేఖిస్తున్నారు – ఒకసారి ఒక “ముకాతబ్” (తన యజమాని నుండి తన స్వతంత్రాన్ని వెల చెల్లించి కొనుక్కునే బానిస వ్యక్తి) ఆయన వద్దకు వచ్చి ఇలా అన్నాడు “వాస్తవానికి నేను నా దాస్య విమోచన ఒప్పందాన్ని నెరవేర్చ లేకపోతున్నాను. నాకు సహాయం చెయ్యండి.” అపుడు అలీ (రదియల్లాహు అన్హు) ఇలా అన్నారు: “రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) నాకు నేర్పించిన మాటలు నీకు నేర్పించనా? దాని ద్వారా నీపై ‘సీర్’ కొండంత అప్పు ఉన్నా, అల్లాహ్ ఆ అప్పును తీర్చివేస్తాడు.”
అలీ (రదియల్లాహు అన్హు) ఇలా అన్నారు: “నీవు ఇలా అను “అల్లాహుమ్మ, ఇక్ఫినీ బి హలాలిక,
అన్ హరామిక, వ అఘ్నినీ బి ఫజ్లిక, అమ్మన్ సివాక్” (ఓ అల్లాహ్! నీవు నిషేధించిన వాటికి బదులుగా నీవు అనుమతించిన వాటిని నాకు అందించు, మరియు నీ నుండి తప్ప మిగతా వారందరి నుండీ నన్ను స్వతంత్రుడిని చేయి.” [హసన్ హదీథు] [అత్తిర్మిదీ నమోదు చేసినారు:]

అమీరుల్ మొమినీన్ (విశ్వాసుల నాయకుడు) అలీ (రదియల్లాహు అన్హు) వద్దకు ఒక బానిస వ్యక్తి వచ్చినాడు; అతడు తన యజమానితో తన దాస్యవెమోచన ఒప్పందాన్ని చేకొని ఉన్నాడు, ఆ ఒప్పందాన్ని పూర్తి చేయడం ద్వారా అతడు స్వతంత్రుడు అవుతాడు. ఆ ఒప్పందాన్ని నెరవేర్చడానికి అతని వద్ద తగినంత ధనం లేదు. అతడు అలీ (రదియల్లాహు అన్హు) తో ఇలా అన్నాడు: “నిశ్చయంగా, నా యజమానికి చెల్లించడానికి నేను ఒప్పుకున్న ధనం నా వద్ద లేదు; నాకు ధనాన్ని సమకూర్చి సహాయం చేయండి, లేదా నాకేదైనా బోధించండి, లేదా నాకు మార్గం చూపండి.” అప్పుడు అమీరుల్ మోమినీన్ అతనితో ఇలా అన్నారు: “రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) నాకు నేర్పించిన మాటలు నీకు నేర్పించనా? దాని ద్వారా నీపై తాయ్ తెగవారి సీర్ కొండంత అప్పు ఉన్నా నీతరఫున అల్లాహ్ దానిని అర్హులైన వారికి చెల్లించివేస్తాడు మరియు నిన్ను దాని యొక్క అవమానం నుండి రక్షిస్తాడు” తరువాత అలీ (రదియల్లాహు అన్హు) ఇలా అన్నారు: “నువ్వు ఇలా అను: (అల్లాహుమ్మక్’ఫినీ) ఓ అల్లాహ్, నీవు ప్రసాదించినదే నాకు చాలునట్లు చేయి, (బి హలాలిక) నీవు హలాల్ (ధర్మసమ్మతం) చేసిన దానితో నన్ను హరాము నుండి దూరంగా ఉంచు, తద్వారా నేను (బి హరామిక) నీవు నిషేధించిన దానిలో పడకుండా చేసి, దానితోనే నేను సంతృప్తి పడునట్లు చేయి, (బి ఫజ్లిక) నీ అనుగ్రహంతో నన్ను (వ అఘ్నినీ) స్వయం సమృధ్ధుడిని చేయి; మరియు (అమ్మన్ సివాక్) నీవు తప్ప నాకు మరింకెవరి అవసరం లేకుండా చేసి, నాకు నీ దాతృత్వాన్ని ప్రసాదించు.